నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, మే 24 : వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను విద్యుత్ మరమ్మతు పనుల నిమిత్తం శనివారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ సింగరేణికాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 12 : 30 గంటల వరకు, 11కేవీ శంకేశ్వరబజార్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటల వరకు, 11కేవీ సరస్వతీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3: 30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ చంద్రయ్య హాట్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ హరిహర క్షేత్రం టెంపుల్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12: 30 గంటల వరకు, 11కేవీ రేస్ కోర్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12: 30 గంటల నుంచి 1: 30 గంటల వరకు, 11కేవీ ఎంసీ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2: 30 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న గది సీజ్

చర్లపల్లి, మే 24: పాఠ్యపుస్తకాలను పాఠశాల పేరుతో ముద్రించి విక్రయిస్తున్నట్లు గుర్తించిన మండల విద్యాధికారులు ఓ స్కూల్‌పై దాడులు నిర్వ హించి గదిని సీజ్ చేశారు. ఈ ఘటన కుషాయిగూడలో చోటుచేసుకుంది. కుషాయిగూడలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారని ఏఐవైఎఫ్ నాయకుల ఫిర్యాదుతో విద్యాశాఖ మండల సెక్షన్ అధికారి శేఖర్ స్పందించారు. విచారణ జరిపి విక్రయ గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు.

కోమటిరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

ఎల్బీనగర్ , మే 24: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేట గడ్డిఅన్నారంలో నిర్మిస్తున్న టిమ్స్ దవాఖాన అంతస్తులను తగ్గిస్తామంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకుడు చిత్తలూరి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం లింగోజిగూడలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రేటర్ నగరంలోని ఆసుపత్రులు ప్రజల అవసరాలు తీర్చలేకపోతున్నాయని, రంగారెడ్డి, నల్గొండ ఉమ్మడి జిల్లాల ప్రజల సౌకర్యార్థం కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గడ్డిఅన్నారంలో నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రి అంతస్తులను తగ్గిస్తామంటూ మంత్రి పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. అందుకు కరెంటు పోతే ప్రమాదం జరుగుతుందంటూ చెప్పడం సమంజసం కా దన్నారు. టిమ్స్‌ను 27 అంతస్తుల్లో అన్ని హంగులతో నిర్మించాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా వైద్యసేవలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా మంత్రి కోమటిరెడ్డి 14 అంతస్తులకు తగ్గిస్తామని చెప్పడం సరికాదన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కరెంటు సరఫరా చేయలేని ప్రభుత్వం ఉన్నా ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌ను ఒప్పించి ఆసుపత్రితో పా టుగా పలు ప్రజోపయోగ సంస్థలు ఈ ప్రాంతంలో వచ్చే విధంగా చొరవ తీసుకున్నారన్నారు. మంత్రి వెంకట్‌రెడ్డి ఆసుపత్రి విషయంలో తన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి న్యాయకత్వంలో ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

లింగోజిగూడలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

బడంగ్‌పేట, మే24: బడంగ్‌పేటలో నూతనంగా ఇండ్లు నిర్మాణం చేపట్టాలనుకున్న వారు తప్పని సరిగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని బడంగ్‌పేట మున్సిపల్ కమిషనర్ రఘుకుమార్ సూచించారు. వర్షం నీరు వృథా పోకుండా చూడాలన్నారు. నీటి సమస్య ఉత్పన్నం కాకూడదనుకుంటే ప్రతి ఒక్కరూ వారి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎన్ని ఇంకుడు గుంతలు ఉన్నాయో పరిశీలించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. లేని వారికి తప్పకుండా ఇంకుడు గుంతల పై అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్‌లో నీటి సమస్య రాకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలన్నారు. లేకుంటే నీటి సమస్యలు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా కదలి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇప్పటికే సిబ్బందితో పలుమార్లు సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు.

అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

సైదాబాద్, మే 24 : సైదాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ అనుమతిలేని ప్రైవేట్ పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఏఐవైఎఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్ సైదాబాద్ జోన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి తిరునగరి రాధాకృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కొన్ని పాఠశాలల్లో అక్రమంగా అడ్మిషన్లను కొనసాగించటంతో పాటు, పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టానుసారంగా కొనసాగుతున్న ఫీజుల నియంత్రణ కోసం కమిటీలను ఏర్పాటు చేసి ఫీజులను నిర్ణయించాలని, పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న పాఠ్యపుస్తకాల అమ్మకాలను వెంటనే నిలిపివేయాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా కొత్తగా ఏర్పాటు చేస్తున్న పాఠశాలలపై, కొనసాగుతున్న వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ పాఠశాలల్లో కొనసాగుతున్న అడ్మిషన్లు, ఫీజులపై దృష్టి సారించాలని ఆయన విద్యాశాఖ అధికారులను కోరారు.

డిప్యూటీ డీఈవో రాధాకృష్ణకు వినతి పత్రం అందజేస్తున్న షేక్ మహమూద్

వైద్య శిబిరానికి విశేష స్పందన

దావూద్‌గూడ తండాలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న గిరిజనులు

కందుకూరు, మే 24 : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిధిలోని దావూద్‌గూడ మాజీ సర్పంచ్ విజయ రాజు తెలిపారు. అవేర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి గిరిజనులు 96 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరాన్ని ఆమె ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఇలాంటి శిబిరాలను నిర్వహించడం పై వారిని అభినందించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. పేదలకు మెరుగైన వైద్యం అందకపోవడంతో అనేక మంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజమ్మ, మాజీ ఉప సర్పంచ్ ధన్‌సింగ్, డాక్టర్లు సిమ్రాన్, ఆదర్శ్, డైరెక్టర్ మహేందర్, కార్యనిర్వాహక అధికారి వెంకన్న పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధి కృషి

ఉప్పల్, మే 24 : కాలనీల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్ భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం కార్పొరేటర్‌ను కలిశారు. ఈమేరకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని కార్పొరేటర్ సత్కరించారు. అనంతరం కాలనీవాసులు కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని,అభివృద్ధి పనులు చేపట్టాలని కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ నాయకుడు సాయిజెన్ శేఖర్, భవానినగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, వై.సత్యనారాయణ, కృష్ణారెడ్డి, ఆనంద్‌కుమార్, భవాని అశోక్, రాయుడు, శ్రీధర్‌రెడ్డి, సురేందర్, వీరప్రతాప్‌రెడ్డి, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు కబ్జాను అడ్డుకోవాలని వినతి

అడిషనల్ కలెక్టర్ భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కందుకూరు, మే 24 : ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డిని నేదునూరు గ్రామానికి చెందిన రైతులు కలిసి శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామ సమీపంలో విద్యుత్ సిబ్బంది గ్రూపుగా ఏర్పడి 72 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆ భూమిలో ఫాంల్యాండ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పి ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ చేస్తున్నట్లు వివరించారు. పక్కన గల రోడ్డును కబ్జాకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు ప్రశ్నిస్తే సమాధానం లేదని పేర్కొన్నారు. విచారణ జరిపి న్యాయం చేయాలని వారు అదనపు కలెక్టర్‌ను కోరారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారిని కలిసి ఆయనకు కూడా వినతిత్రం అందజేశారు. కార్యక్రమంలో రాఖేశ్‌గౌడ్, ఉన్ని వెంకటయ్య, రవిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణనాయక్, మైసయ్య, యాదయ్య, రాములు, జంగయ్య, చంద్రయ్య, నాగరాజు, రాము లు, ప్రవీణ్ పాల్గొన్నారు.

నంబర్‌ప్లేట్‌లేని వాహనాలను సీజ్ చేస్తాం

బడంగ్‌పేట్, మే 24 : రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు సీఐ కాశీ విశ్వనాథ్, మీర్‌పేట్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నాయుడు, మీర్‌పేట్ పీఎస్ ఆధ్వర్యంలో విరాట్ నగర్ చౌరస్తాలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కాశీ విశ్వనాథ్ ప్రజలు తమ వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా ముందు వెనుకాల నంబర్ ప్లేట్ సరిగ్గా ఉంచుకోవాలన్నారు. ఒక వేల వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

శివరామ క్షేత్రం ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ఎల్బీనగర్ , మే 24: లింగోజిగూడ జానకీ ఎన్‌క్లేవ్ కాలనీలోని శివరామ క్షేత్రం దేవాలయ నూతన పాలకవర్గం శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. కా అధ్యక్షురాలుగా మన్‌సాని రమ, ఉపాధ్యక్షులుగా రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జూలూరు శంకర్, కోశాధికారిగా గోవర్ధన్, సంయుక్త కార్యదర్శిగా మాధవి జోషి ప్రమాణస్వీకారం చేశారు. అదే విధంగా ఆలయ కమిటీ సలహా సంఘం గౌరవాధ్యక్షుడిగా కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, గౌరవ సభ్యులుగా లక్ష్మారెడ్డి, జూలురు ఈశ్వరయ్య, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్ వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంలో జానకీ ఎన్‌క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన పాలకవర్గ సభ్యులు

ఘనంగా కన్యకాపరమేశ్వరి జయంత్యుత్సవం

కన్యకాపరమేశ్వరి జయంత్యుత్సవంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

ఆర్కేపురం, మే 24 : శ్రీ వాసవీమాత కన్యకాపరమేశ్వరి జయంత్యుత్సవాన్ని ఆర్కేపురం డివిజన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రొద్దటూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైష్ణవి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సుమారు 500 మంది మహిళలతో అభిషేకం, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశంగుప్త హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్‌రెడ్డి, ధీరజ్‌రెడ్డి, చింతల రవికుమార్, లక్ష్మయ్య, నాగేంద్రయ్య, శ్రవణ్‌కుమార్, అరవేటి వేణు మాధవ్, శ్యామ్, రామిని సద్గుణ, లక్ష్మీ సుబ్రమణ్యం, శ్రీలత, నాచం లక్ష్మి, వాణిశ్రీ, పద్మ ఉన్నారు.

సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి

డ్రైవర్లు, కండక్టర్లను సన్మానిస్తున్న డిపో మేనేజర్ జలగం విజయ్

హయత్‌నగర్, మే 24 : సమాజంలో కష్టపడితేనే గుర్తింపు వస్తుందని ఆర్టీసీ హయత్‌నగర్ డిపో-1 మేనేజర్ జలగం విజయ్ అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ప్రవేశపెట్టిన నూతన చాలెంజ్ లక్షే లక్ష్య సాధనలో భాగంగా ఏప్రిల్‌లో ఉత్తమ ప్రతిభ చాటిన సంస్థకు అధిక ఆదాయం తీసుకొచ్చిన ఆరుగురు కండక్టర్లకు, ఇందనం పొదుపు చేసిన ముగ్గురు డ్రైవర్లకు శాలువా, ప్రశంసా పత్రంతోపాటు నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ విజయ్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్లు విజయకుమారి, శ్యామ్ సుందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్బర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ మలక్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జీ షేక్ అక్బర్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు శుక్రవారం ముసారాంబాగ్‌లోని రజక సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

-మలక్‌పేట, మే 24:

పేదలకు అండగా ఉంటా

ఉప్పల్, మే 24 : పేదలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ రామంతాపూర్ శ్రీరామకాలనీకి చెందిన రమేశ్‌కు వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూ రైన రూ.45 వేల ఎల్ఓసీని శుక్రవారం ఎమ్మెల్యే బాధి తుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానన్నారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించడంతోపాటు, కష్టంలోను భాగ స్వామిగా ఉంటానని తెలిపారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

డ్రైనేజీ సమస్యను చూపిస్తున్న కాలనీ వాసులు

బడంగ్‌పేట, మే24: మురుగునీరు పరుగులు పెడుతుంది. దుర్గంధ వాసనతో ప్రజలు ముక్కున వేలు వేసుకోకుండా నడువలేని దుస్థితి. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాం కాలనీలో రోడ్ల పై డ్రైనేజీ పారుతున్న అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్లు సైతం అస్తవ్యస్తంగా ఉన్నాయని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. కాలనీలలో ఉన్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. రాత్రి సమయంలో రోడ్ల పై నడువలేక పోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలం సమీపిస్తున్న సమయంలో రోడ్ల పై డ్రైనేజీ పారడం వలన దోమలకు, ఈగలకు నిలయంగా మారుతుందని కాలనీ వా సులు పేర్కొంటున్నారు. శ్రీరాం కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

కందుకూరు, మే 24 : రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలని పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ కోరారు. శని వారం తన కా ర్యాలయంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక రుణాలను తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి తోటి రైతులకు సహకరించాలని కోరారు. అదే విధంగా సహకార సంఘంలో వరి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. క్వింటాలుకు ఏ గ్రేడ్‌కు కింద రూ. 2,203వేలు సాధారణ రకానికి రూ. 2,180వేలు చెల్లిస్తునట్లు ఆయన వివరించారు. తేమ 17శాతం లోపు ఉండే విధంగా తాలు లేకుండా మండల వ్యవసాయ అధికారి వద్ద టోకెన్ తీసుకొని తమ వద్ద విక్రయించాల్సి ఉంటుందన్నారు. రైతులకు అవసరపడే గన్నీ బ్యాగులు తన కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్

కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరించాలి

కార్పొరేటర్ పవన్‌కుమార్‌కు సమస్యను వివరిస్తున్న కాలనీవాసులు

ఎల్బీనగర్ , మే 24: కొత్తపేట న్యూ మారుతీనగర్‌లో తాగునీరు కలుషితంగా వస్తుందని సమస్యను పరిష్కరించాలని కొత్తపేట న్యూ మారుతీనగర్ కాలనీవాసులు కోరుతున్నారు. ఈ మేరకు శుక్రవారం న్యూ మారుతీనగర్‌లో తాగునీటి సరఫరా తీరును పరిశీలించిన కార్పొరేటర్ పవన్‌కుమార్‌కు కాలనీవాసులు మొరపెట్టుకున్నారు. తాగునీరు కలుషితంగా రావడంతో తాము తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ తాగునీటిలో డ్రైనేజీ కలువకుండా వెంటనే మరమ్మతులు చేయాలని కోరుతామన్నారు. గోపాల్ యాదవ్, నాయకులు అశ్విన్‌సింగ్, కొత్త తిరుమల్, తోట మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

పుట్‌పాత్ దుకాణాలతో ఇక్కట్లు

కార్పొరేటర్ నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

మన్సూరాబాద్, మే 24: విజయవాడ జాతీయ రహదారి చింతలకుంట దర్గా, అండర్‌పాస్ రోడ్డు పక్కన అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి వాహనదారులకు కలుగుతున్న ఇబ్బందులకు తొలగించాలని కోరుతూ శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి సరస్వతీనగర్ కాలనీకి చెందిన సంక్షేమ సంఘం సభ్యులు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ పుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన దుకాణాల వలన కలుగుతున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తానని తెలిపారు. జాతీయ రహదారికి ఇరువైపులా కొందరు అనధికారికంగా ఏర్పాటు చేసిన దుకాణాలపై చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీపతి శేఖర్‌రెడ్డి, సభ్యులు రాంకిషన్, నాగేశ్వర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

చర్లపల్లి, మే 24: రాష్ట్రం లోని ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్ కమలానగర్‌లోని సీపీఎం కార్యాలయంలో జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణలో ఫీజుల నియంత్రణ చట్టం, ఆవశ్యకతపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వ్యాపారం నడుస్తున్నదని, ఫీజులను కాలేజీ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా పెంచడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలో సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు చేశారు.

ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌కు శుభాకాంక్షలు

ఎల్బీనగర్ , మే 24: ఎమ్మెల్సీ, తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల కిశోర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రమణాచారి, కృష్ణారెడ్డి, సా యి, ప్రవీణ్, వెంకటేశ్ తదితరులు మ హేశ్‌కుమార్ గౌడ్‌ను శాలువాతో సత్క రించారు.

బ్యాంక్‌లో డిపాజిట్లు పెరిగాయి..

మాట్లాడుతున్న బ్యాంక్ చైర్మన్ నంగునూరి చంద్రశేఖర్

మలక్‌పేట, మే 24:తిరుమల బ్యాంక్‌లో గతేడాది కంటే ఈ ఏడాది 29.21 శాతం డిపాజిట్లు పెరిగాయని తిరుమల బ్యాంక్ చైర్మన్ నంగనూరి చంద్రశేఖర్ తెలిపారు. పాతమలక్‌పేటలోని తిరుమల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో నిర్వహించిన బ్యాంక్ వార్షిక సమావేశంలో 2023-24 సంవత్సరంలో సాధించిన వృద్ధిని ఆయన బోర్డు డైరెక్టర్లకు, షేర్ హోల్డర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపాజిట్లు 29.21 శాతం పెరగగా, అడ్వాన్సులు 31.30శాతం పెరిగాయని తెలిపారు. గత సంవత్సరం కంటే 30.15శాతం పెరిగిందన్నారు. ఎంపీలను రికవరీ చేస్తూ సుస్థిర పోర్ట్ పోలియోను ఉంచుతూ గణనీయమైన రికవర్లతో బ్యాంకు అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన తెలిపారు. 2024 మార్చి 31నాటికి నెట్ ఎన్పీలు ఒక పాయింట్ మూడు శాతం ఉన్నాయన్నారు. బ్యాంక్ యొక్క నికర విలువ రూపాయలు 546.39లక్షలు కాగా గత ఏడాది కంటే 103.65 లక్షలు పెరిగిందని ఆయన తెలిపారు. బ్యాంకు మేడిపల్లిలో కొత్త శాఖను తెరిచి రెండు శాఖల్లో రెండు ఏటీఎంలను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు శైలేంద్ర సింఘ్వీ, జేవీఎస్ చెట్టి, సుబ్బారెడ్డి, భవానీ, కిశోర్ ఫర్మార్, రాజ్‌కుమార్, మకీజ, అబ్దుల్ ఉస్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్‌కు వెళ్లి వచ్చేసరికి భార్య, పిల్లలు అదృశ్యం

స్వాతి, ఇద్దరు పిల్లలు(ఫైల్)

మలక్‌పేట, మే 24: భర్త మార్నింగ్ వాక్ కు వెళ్లి వచ్చేసరికి భార్య ఇద్దరు పిల్లలతో అదృశ్యమైన సంఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఫ్రెండ్స్ కాలనీకి చెందిన వెంకటశ్, స్వాతి దంపతులు వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా ఈ నెల 21 న వెంకటేశ్ ఉదయం మార్నింగ్ వాక్ కు వెళ్లగా స్వాతి ఇద్దరు పిల్లలతో ఇంట్లోనే ఉన్నారు. తిరిగి వచ్చేసరికి స్వాతి ఇద్దరు పిల్లలు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన వెంకటేశ్ అన్ని చోట్ల వెతికారు. ఆచూకీ లభిం చకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చే స్తున్నారు.

దిల్‌సుఖ్‌నగర్‌లో..

మలక్‌పేట, మే 24: కండ్లు మండుతున్నాయని హాస్టల్ నుంచి అనుమతి తీసుకుని బయటికి వచ్చిన విద్యార్థి అనుమానాస్పదస్థితిలో అదృశ్యమైన సంఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని దిల్‌సుఖ్‌నగర్ లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన రామ్‌కోటిరెడ్డి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. గతేడాది అదే ప్రాంతానికి చెందిన లావణ్యతో వివాహం జరిగింది. ఇద్దరు కలిసి కేపీహెచ్‌బీకాలనీలో నివాసముంటున్నారు. కాగా దిల్‌సుఖ్‌నగర్‌లోని మాస్టర్ మైండ్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతూ హాస్టల్‌లోనే ఉంటున్న లావణ్య తనకు కళ్లు మండుతున్నాయని పర్మిషన